**కమీషనర్ వారి కార్యాలయం**

**నిజాంపేట్ నగర పాలక సంస్థ**

**అంశము :01**

**విషయము:** నిజాంపేట్ నగర పాలక సంస్థ-రెవెన్యూ విభాగము - నగరపాలక సంస్థ ఆస్తి పన్ను సవరణ గురించి.

*****

కౌన్సిల్ ముందు ప్రస్తావించునది ఏమనగా నిజాంపేట్ నగర పాలక సంస్థ ఆస్తి పన్ను సవరణ గురించి గౌరవనియులైన మేయర్ గారు మరియు కమీషనర్ గారికి రెవెన్యూ విభాగం వారు తెలియపర్చుట.

| నిజాంపేట్ నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను సవరణ గురించి కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టుట | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రస్తుతమున్న పన్ను వివరములు ప్రాంతముల వారీగా ఉదాహరణకు 200 చదరపు గజముల స్థలములో 1000 చదరపు అడుగులు నిర్మాణము కలిగిన ఉన్న భవనమునకు ఇంటిపన్ను | | | | | | | ప్రతిపాదనలు | | |
| క్రమ సంఖ్య | ప్రాంతము | స్థలము విలువ | నిర్మాణము విలువ | మొత్తం భవనము విలువ | పన్ను శాతము | ఇంటి పన్ను | ప్రతిపాదిత శాతము | ఇంటి పన్ను | హెచ్చింపు |
| 1 | బాచుపల్లి | 200*6000 =1,20,000 | 1000*1250 =12,50,000 | 24,50,5000 | 0.25 | 6125 | 0.25 | 6125 | - |
| 2 | ప్రగతి నగర్ | 200*6000 =1,20,000 | 1000*1250 =12,50,000 | 24,50,5000 | 0.12 | 2940 | 0.2 | 4900 | 1960 |
| ౩ | నిజాంపేట్ | 200*6000 =1,20,000 | 1000*1250 =12,50,000 | 24,50,5000 | 0.15 | 4875 | 0.2 | 6500 | 1625 |

కావున పైన తెలిపనటువంటి ప్రాంతముల వారీ వ్యత్యాసములను పన్ను సవరణ చేయుటకు కౌన్సిల్ ఆమోదం నిమిత్తము కౌన్సిల్ ముందు ప్రస్తావించనైనది.

తిర్మాణం నేం:20 తేది: 11.03.2020

**హెచ్. డబ్లు. ది మేయర్ గారు** పై సబ్యులు కోరిన మేరకు ఆస్తి పన్ను సవరణను ఒక్క సంవత్సరం వరకు పెంచకూడదని ప్రస్తావించడం జరిగినది.

sd/-
కమీషనర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

sd/-
హెచ్.డబ్లు.ది మేయర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

"ATTESTED"

మేనేజర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

**కమీషనర్ వారి కార్యాలయం**

**నిజాంపేట్ నగర పాలక సంస్థ**

**అంశము : 02**

విషయము: నిజాంపేట్ నగరపాలక సంస్థ – రెవెన్యూ విభాగము – పన్నుల వసూలు నిమిత్తం EPOS & MPOS కొనుగోలు చేయుట గురించి.

*****

నిజాంపేట్ నగరపాలక సంస్థ కౌన్సిల్ ముందు ప్రస్తావించునది ఏమనగా నిజాంపేట్ నగరపాలక సంస్థ పరిధిలో పన్నులు సులభంగా, పారదర్శకంగా వసూలు చేయు నిమిత్తం EPOS & MPOS యంత్రాలను టెండర్ ద్వారా అదనముగా 14 మెషిన్లు కొనుగోలు చేయుటకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ:10,00,000.00 అక్షరాల పది లక్షల రూపాయల వ్యయం తో కొనుగోలు చేయుటకు అంచనాలు తయారు చేసినారు. కావున ఆమోదం నిమిత్తం కౌన్సిల్ ముందు ప్రస్తావించడమైనది.

తిర్మాణం నేం:21 తేది: 11.03.2020

**హెచ్.డబ్లు.ది మేయర్** ఈ యొక్క కౌన్సిల్ ఇట్టి ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలుపనైనధి.

sd/-
కమీషనర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

sd/-
హెచ్.డబ్లు.ది మేయర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

"ATTESTED"

మేనేజర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

**కమీషనర్ వారి కార్యాలయం**

**నిజాంపేట్ నగర పాలక సంస్థ**

**అంశము:03**

**విషయము:** నిజాంపేట్ నగర పాలక సంస్థ-టౌన్ ప్లానింగ్ విభాగము-సమర్పించుట .

★★★★★

నిజాంపేట్ నగరపాలక సంస్థ కౌన్సిల్ ముందు ప్రస్తావించునది ఏమనగా

నిజాంపేట్ నగరపాలక సంస్థ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగము నిజాంపేట్ నగర పాలక సంస్థ కోసం

1) జి ఐ ఎస్ బేస్డ్ మాస్టర్ ప్లాన్ మ్యాపింగ్ తయారీకి 75.00 లక్షలు( అక్షరాల డెబ్బై ఐదు లక్షలు) కేటాయించుట గురించి,

2) గతంలో ఆమోదించబడిన వాణిజ్య ప్రకటనల రేట్లు మరియు ఫీజుల అనుసరణ,

3) ప్రకటనల బోర్డుల హోర్డింగ్ల టెండర్ ప్రక్రియ ద్వారా చేయుట గురించి,

4) నిజాంపేట్ నగర పాలక సంస్థ పరిధిలో ట్రాఫిక్ నిర్వహణ కోసం వాహనాన్ని మూడు నెలలు అద్దెకు తీసుకొనుటకు గాను 5.00 లక్షలు (అక్షరాల ఐదు లక్షలు) కేటాయించుట గురించి,

5) గతంలో ఆమోదించబడిన భవన అనుమతి రేట్లు మరియు ఫీజుల అనుసరణ గురించి గౌరవనీయులైన మేయర్ గారు మరియు కమీషనర్ గారికి టౌన్ ప్లానింగ్ విభాగం వారు తెలియపర్చుట.

నిజాంపేట్ నగరపాలక సంస్థ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగము వారు పైన తెలిపినటువంటి అంశముల ఆమోదం నిమిత్తం కౌన్సిల్ ముందు ప్రస్తావించడమైనది.

తీర్మాణం నేం:22 తేది: 11.03.2020

హెచ్.డబ్లు.ది మేయర్ఈ యొక్క కౌన్సిల్ ఇట్టి ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలుపనైనది.

sd/-
కమీషనర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

sd/-
హెచ్.డబ్లు.ది మేయర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

"ATTESTED"

మేనేజర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

**కమీషనర్ వారి కార్యాలయం**

**నిజాంపేట్ నగర పాలక సంస్థ**

**<u>అంశము:04</u>**

**విషయము**: నిజాంపేట్ నగర పాలక సంస్థ-పారిశుద్ధ్య విభాగము-ఇంటింటి చెత్త సేకరణ గురించి.

*****

నిజాంపేట్ నగరపాలక సంస్థ కౌన్సిల్ ముందు ప్రస్తావించునది ఏమనగా నిజాంపేట్ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య విభాగము ప్రతి ఇంటి నుండి సేకరిస్తున్న చెత్తను ఇంటివద్దనే తడి,పొడి చెత్తను వేరు చేసి తీసుకొనుటకు కార్పొరేషన్ పరిధిలో ఒకే విధమైన రుసుము వసూలు చేయుట గురించి.

నిజాంపేట్ నగరపాలక సంస్థ కౌన్సిల్ ముందు ప్రస్తావించునది ఏమనగా నిజాంపేట్ నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ మరియు ఒకే విధమైన రుసుము వసూలు చేయుట గురించి ఆమోదం నిమిత్తం కౌన్సిల్ ముందు ప్రస్తావించడమైనది.

తిర్మాణం నేం:23 తేది: 11.03.2020

**<u>హెచ్.డబ్లు.ది మేయర్ గారు</u>** సుధీర్గ కౌన్సిల్ చెర్చించిన పిమ్మట ఇంటింటికి చెత్త రుసుము వసూలు చేయుటకు 3 నెలలు వాయిదా వేయడం జరిగినది. ప్రస్తుతము సేకరించే విధానాని 3 నెలలు కొనసాగించుతూ. పారిశుధ్య నిర్వహనము, పారుశుధ్య సిబ్బందికి టీ బిస్కెట్ ఖర్చులకు గాను నెలకు మూడు వందలు మరియు 80% ఇంటి పన్నులు వసూలు చేసినటువంటి బిల్ కలెక్టర్స్ కు మరియు పారుశుధ్య సూపర్ వైజర్స్ కు నెలకు పెట్రోల్ ఖర్చు నిమ్మితం రూ.1000 అట్టి ఖర్చు నిమ్మితం రూ.75 లక్షలు పరిపాలన అనుమతి ఇవ్వడం జరిగినది.

sd/-
కమీషనర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

sd/-
హెచ్.డబ్లు.ది మేయర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

"ATTESTED"

మేనేజర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

**కమీషనర్ వారి కార్యాలయం**

**నిజాంపేట్ నగర పాలక సంస్థ**

**అంశము05 :**

**విషయము:** నగర పాలక సంస్థ నిజాంపేట్-ఇంజనీరింగ్ విభాగం-నిజాంపేట్ నగర పాలక సంస్థ యొక్క పలు అభివృద్ధి పనుల నిమిత్తము.

*****

నిజాంపేట్ నగర పాలక సంస్థ యందలి వివిధ ప్రాంతాలలో అభివృద్ధి పనులు , మరమ్మత్తుల పనులు , ఎలక్ట్రికల్ పనులు మరియు మెయింటెనెన్స్ పనులు చేయుటకు అంచనాలు తయారు చేయవలిసిందిగా **గౌరవ మేయర్ గారు మరియు శ్రీయుత కమిషనర్ గారు స్థానిక మున్సిపల్** ఇంజనీర్ గారిని ఆదేశించినారు. అట్టి ఆదేశాల ప్రకారము మున్సిపల్ ఇంజనీర్ గారు స్థల పరిశీలన చేసి ఈ క్రింద తెలిపిన విధంగా అంచనాలు తయారు చేయనైనది.

| క్రమ సంఖ్య | పని పేరు | రూపాయలు (లక్షలలో) |
|---|---|---|
| 1 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్నీ బోర్లలో దింపటానికి పవర్ బోర్ మోటార్ పంపుసెట్లు కొనుగోలు చేయుటకు | 15.00 |
| 2 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇందిరా నగర్,ప్రగతి నగర్,రాజీవ్ గాంధీ నగర్ మరియు సాయి నగర్లలో ఓపెన్ నాలాలపై ఆర్ సి సి స్లాబ్స్ వేయుటకు మరియు కల్వర్టుల నిర్మాణము గురించి | 30.00 |
| 3 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న స్వచ్ఛ ఆటోస్, ట్రాక్టర్లుకు మరియు అద్దె ట్యాంకర్లకు GPS అమర్చుటకు | 5.00 |
| 4 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో (10) ప్రజా మరుగుదొడ్లు నిర్మించుటకు | 150.00 |
| 5 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న అన్ని వాటర్ | 2.00 |

| | | |
|---|---|---|
| | టాంకుల దగ్గర వాటర్ మీటర్ లను అమర్చుట గురించి | |
| 6 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో వివిధ ఏరియాలలో బోర్లు వేయుటకు | 25.00 |
| 7 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో వివిధ ఏరియాలలో పార్కులు యందు లెవెల్ చేయుట మరియు ఇసుక తో నింపుట | 12.00 |
| 08 | నిజాంపేట్'లోని ఇంద్రమ్మ ఫేజ్-III యందు కమ్యూనిటీ హాల్ మరియు సి.సి.కెమెరాల కంట్రోల్ రూమ్ నిర్మాణము నకు | 15.00 |
| 09 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ ఏరియాలలో గల పవర్ బోరు మోటర్లు రిపేరు చేయుటకు | 12.00 |
| 10 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ ఏరియాలలో మంచి నీటి సారఫరా పైప్ లైన్లు లేని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా(6) నెలలు నీటి సరఫరా చేయుటకు | 210.00 |
| 11 | నిజాంపేట్'లోని రెడ్డి అవెన్యూ యందు RCC పైపుల ద్వారా స్ట్రామ్ వాటర్ డ్రైన్ కు ఇంటర్ కనెక్షన్ చేయుటకు | 5.00 |
| 12 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో వివిధ ఏరియాలలో (5) ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయుటకు | 35.00 |
| 13 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ఇందిరమ్మ ఫేస్III యందు 110 ఎంఎం హెచ్ డి పి ఇ వాటర్ సప్లయ్ పైప్ లైన్ వేయుటకు | 10.00 |
| 14 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ఐదు (5) పార్కుల యందు పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేయుటకు | 25.00 |
| 15 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గాంధీ నగర్ యందు పార్కు అభివృద్ధి పరుచుటకు | 10.00 |
| 16 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గృహ కల్ప | 10.00 |

| | | |
|---|---|---|
| | యందు పార్కు అభివృద్ధి పరుచుటకు | |
| 17 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని వార్డులలో నిర్మాణ వ్యర్థాలను తొలగించుటకు జేసిబి ఎంగేజ్ చేయుటకు | 5.00 |
| 18 | నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని వార్డులలో నిర్మాణ వ్యర్థాలను తొలగించుటకు ట్రాక్టర్లను మరియు వర్కర్స్ ని ఎంగేజ్ చేయుటకు | 5.00 |
| | మొత్తం రూ. | 581.00 |

పై తెలిపిన పనులకు రూ.581.00 లక్షలు (అక్షరాల ఐదు కోట్ల ఎనభై ఒక లక్షలు మాత్రమే) నగర పాలక సంస్థ సాధారణ నిదుల నుండి ప్రతిపాదిత బడ్జెట్ కు లోబడి ఖర్చు చేయుటకు గాను పరిపాలన ఆమోదము నిమిత్తం కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టనైనది.

తిర్మాణం నెం:24 తేది: 11.03.2020

**హెచ్.డబ్లు.ది మేయర్**ఈ యొక్క కౌన్సిల్ ఇట్టి ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలుపనైనది.

sd/-
కమీషనర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

sd/-
హెచ్.డబ్లు.ది మేయర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

"ATTESTED"

మేనేజర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

**కమీషనర్ వారి కార్యాలయం**
**నిజాంపేట్ నగర పాలక సంస్థ**

**అంశము:06**

**విషయము**: నిజాంపేట్ నగరపాలక సంస్థ–ఇంజనీరింగ్ విబాగము–ఉద్యానవనముల నిర్వహణ గురించి.

*****

నిజాంపేట్ నగరపాలక సంస్థ కౌన్సిల్ ముందు ప్రస్తావించునది ఏమనగా నిజాంపేట్ నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యానవనముల నిర్వహణ గురించి చర్చించుట .

నిజాంపేట్ నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యానవనముల నిర్వహణ పరిపాలన ఆమోదము నిమిత్తం కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టనైనది

తిర్మాణం నేం:25 తేది: 11.03.2020

**హెచ్.డబ్లు.ది మేయర్**ఈ యొక్క కౌన్సిల్ ఇట్టి ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలుపనైనది.

sd/-
కమీషనర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

sd/-
హెచ్.డబ్లు.ది మేయర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

"ATTESTED"

మేనేజర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ